| | | | |
|---|---|---|---|
| రాగం : | తాళం : | గానం : | భువనకృతి |
| రచన : డా॥ డి. కామేశ్వరరావు | | సంగీతం : | కె. రామాచారి |

# 187. నీ ఊహలలో

ప ॥ నీ ఊహలలో ప్రతినిమిషం నే వేచానూ..

నిను చూసిన క్షణమే నాలో నేనే లేను... ॥ నీ ఊహలలో ॥

చ ॥1 చిగురాకులలో కోయిలే పలికే – నీ పిలుపని భావనే కలిగే

నీ తలపులతో నిండేనా మనసే – నువు లేక నే లేననీ తెలిసే

పగలే కలలూ చినికే సెగలు

విరిసే వలలు – ఏదో దిగులు

ఏమో ఇది ఏమో – ఈ మాయేమో ॥ నీ ఊహలలో ॥

చ ॥2 నిను చూడగనే కన్నులే మెరిసే – తడబాటుతో రెప్పలే అలిసే

నిను చూడనిదే రాదుగా కునుకే – నీ కోసమే వేచెలే బ్రతుకే

మనసే తెలిసీ మౌనం విడిచీ – మదిలో వలపు సుధలే కురిసి

తోడై నా నీడై నడిపించునన్నే ॥ నీ ఊహలలో ॥

LITTLE MUSICIANS ACADEMY LMA Since 1999